keratam.in
www.digital.keratam.in
కెరటం
ఆదివారం, 11 జూన్ 2023
08



# ఒక్క తెలంగాణలోనే..

# సుపరిపాలన



- నేడు రాష్ట్రంలో సుస్థిరమైన వ్యవస్థ
- పోలీసింగ్‌తో శాంతిభద్రతలు పరిరక్షణలో ఆదర్శం
- అన్ని రంగాలలో విప్లవాత్మక మార్పులతో తెలంగాణ ప్రథమస్థానం
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా సుపరిపాలన దినోత్సవం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..
- హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్, ఎస్పీ



**శామ్, జూన్10(కెరటం ప్రతినిధి)**

పరిపాలన వికేంద్రీకరణ వల్ల పాలనా వ్యవస్థను ప్రజల చెంతకు చేర్చినట్లు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో సుస్థిరమైన వ్యవస్థ ఉందని, అలాగే పోలీసింగ్‌తో శాంతిభద్రతలు పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్నామని చెప్పారు. శాంతిబద్రతలు బావుంటేనే పెట్టుబడులు వస్తాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తదుపరి అన్ని రంగాలలో విప్లవాత్మక మార్పులతో ప్రథమస్థానంలో నిలిచామని చెప్పారు. ఆనాడు తన గ్రామం నుండి ఖమ్మం వెళ్లాలంటే ఒక రోజు పట్టేదని, నేడు ఆ స్థితి నుండి పరిపాలనను ప్రజల చెంతకు చేర్చిటనట్లు చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి 10 జిల్లాలను 33 జిల్లాలుగా వికేంద్రీకరణ చేశామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు ఒకే దగ్గర జరిగేవని, నేడు తహసిల్దార్ కార్యాలయాల్లో జరుగుతున్నాయని



మిగతా 6లో...

## ట్రీట్‌మెంట్ ఆన్ వీల్స్..

- వెనుకబడిన గ్రామాలకు, మారుముల తండాలకు మెరుగైన వైద్యం అందేలా..
- డా.జీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొబైల్ క్లినిక్ ప్రారంభం
- 18 రకాల రక్త పరీక్షలతో పాటు నిత్యం అందుబాటులో డాక్టర్స్
- ప్రజల ఆరోగ్య, అవసరాల దృష్ట్యా ఫ్రీ అంబులెన్స్ సర్వీస్ ఏర్పాటు
- టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అవసరమైన ప్రాంతాల్లో వైద్య సేవలు..
- ప్రారంభించిన పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా.జీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ డా.గడల

4



## ఖమ్మం గడ్డ కమలానికి అడ్డా

- 15న ఖమ్మం అమిత్ షా బహిరంగ సభను విజయవంతం చేయండి
- మోడీ పరిపాలనలో సాధించిన ప్రగతి ప్రజలకు తెలియజేసేలా ఏర్పాటు
- కార్యకర్తలకు భరోసా ఇచ్చేవిధంగా బహిరంగ సభ
- పోలింగ్ బూత్ స్థాయి కార్యకర్త నుండి భారీ జన సమీకరణ
- అమీషా సభ విజయవంతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలి
- బీజేపీ జాతీయ మీడియా సెల్ కోర్డినేటర్ ఓబీసీ కె.వి. రంగాకిరణ్

2

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని చేయాలి

- గుర్తింపు లేని ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి
- పిడియస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. సంధ్య, కాంపాటి పృథ్వీ




**శామ్, జూన్10(కెరటం ప్రతినిధి)**

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని చేయాలని గుర్తింపు లేని ప్రైవేట్ విద్యాసంస్థలను తక్షణమే రద్దు చేయాలని పిడియస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. సంధ్య కాంపాటి పృథ్వీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందు పట్టణం ఎల్లన విజ్ఞాన భవన్‌లో శనివారం కొత్తగూడెం డివిజన్ ముఖ్యుల సమావేశం యనగంటి వంశివర్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు ముఖ్య వక్తలుగా పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్ళలో ఫీజుల మోత మోగిపోతుందని ఇది విద్యార్థుల తల్లిదండ్రులకు భారంగా మారుతున్నా విద్యాశాఖ అధికారులు కానీ ప్రభుత్వం గానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనియమని వారు అన్నారు. ఫీజులను కట్టడి చేస్తామంటూ తొమ్మిదేళ్ల నుంచి చెబుతున్న మాటలను ప్రభుత్వం ఆచరణలో పెట్టడం లేదని, తిరుపతిరావు కమిటీ అంటూ కొన్ని రోజులు, మంత్రుల కమిటీ అంటూ కొన్ని రోజులు ప్రభుత్వం కాలయాపన చేస్తుంది తప్ప ఫీజుల నియంత్రణ చట్టాన్ని చేయడం లేదని వారన్నారు. అడ్మిషన్లకు వెళ్లిన తల్లిదండ్రులకు ఫీజులు చూస్తే దిమ్మ తిరిగిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, బూట్లు,టై, బెల్ట్ వరకు ఇష్టం వచ్చిన రేటు పెట్టి అమ్ముతున్నారని అన్నారు. స్కూళ్లకు మౌలిక సదుపాయాలు లేకపోయినా సేఫ్టీ లేనటువంటి ప్రదేశాలలో స్కూళ్లను నియమించినా అధికారులు అనుమతులు ఎందుకు ఇస్తున్నారని వారు ప్రశ్నించారు. తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని చేయాలని గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యనగంటి వంశవర్ధన్, పార్థసారథి, సాయి, గంగాధర గణేష్, ఉదయ్, సుమిత్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


# ఖమ్మం గడ్డ కమలానికి అడ్డా

- ఈ నెల 15న ఖమ్మం అమిత్ షా బహిరంగ సభను విజయవంతం చేయండి
- మోడీ పరిపాలనలో సాధించిన ప్రగతి ప్రజలకు తెలియజేసేలా ఏర్పాటు
- కార్యకర్తలకు భరోసా ఇచ్చేవిధంగా బహిరంగ సభ
- పోలింగ్ బూత్ స్థాయి కార్యకర్త నుండి భారీ జన సమీకరణ
- అమీషా సభ విజయవంతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలి
- బీజేపీ జాతీయ మీడియా సెల్ కోర్డినేటర్ ఓబీసీ కె.వి. రంగాకిరణ్

**శామ్, జూన్10(కెరటం ప్రతినిధి)**

ఈనెల 15న ఖమ్మంలో జరిగే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జాతీయ మీడియా సెల్ కోర్డినేటర్, ఓబీసీ కె.వి రంగా కిరణ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా 9 తొమ్మిది సంవత్సరాల నరేంద్ర మోడీ పరిపాలనలో సాధించిన ప్రగతి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందని, అందులో భాగంగా ఈనెల 15 గురువారం సాయంత్రం 4 గంటలకు ఖమ్మం పట్టణంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం అయిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడం కొరకు నిన్న ఖమ్మం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సన్నాహ సమావేశ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొనడంతో బహిరంగ సభ విజయవంతం అవుతుందని బండి సంజయ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ప్రతి కార్యకర్త ఒక్కొక్కరు కనీసం 10 మంది కార్యకర్తలకు తగ్గకుండా ఈ భారీ బహిరంగ సభకు తరలించి సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రంగాకిరణ్ కోరారు.

ఖమ్మంలో బిజెపి ఎక్కడుంది అనే వారికి గతంలో నిరుద్యోగ మార్చ్ నిర్వహించి కనువిప్పు కలిగించామని, అదేవిదంగా ఈనెల 15 న జరిగే సభ ద్వారా త్వరలో జరగబోయే ఎన్నికల్లో జాతీయ, రాష్ట్ర పార్టీ నేతలకు ఖమ్మం కమలానికి అడ్డా కాబోతుందని భరోసా ఇచ్చే విదంగా బహిరంగ సభ జరుగబోతుందని, ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం విజయ వంతానికి పోలింగ్ బూత్ స్థాయి కార్యకర్త నుండి మండలాల వారిగా, అసెంబ్లీల వారీగా, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకుల వరకు జన సమీకరణ చేయడంలో పూర్తి స్థాయిలో సమ యం కేటాయించి, అమీషా సభ విజయ వంతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు.





## వెయ్యి కిలోమీటర్లకు చేరుకున్న భట్టి పాదయాత్ర

### కేక్ కట్ చేసి సంబరాలు జరిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, జూన్10(కెరటం ప్రతినిధి)**

సిఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా టీపీసీసీ సభ్యులు ఉపాధిహామీ కార్మికులతో కలిసి నాగా సీతారాములు కేక్ కట్ చేయించారు. మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పిరి గ్రామం నుంచి మొదలైన పాదయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా పలు గ్రామాల్లో పాదయాత్ర చేస్తు ప్రభుత్వాలు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరిగి కాంగ్రెస్ పాలన ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలని మండుటెండలు, వర్షాలను సైతం లెక్కచేయకుండా ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ముందుకు సాగుతున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ ఎండి కరీమ్ పాష, సుజాతనగర్ మండల కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి బోయిన వెంకన్న, యరా వెంకన్న, మదనాల సైదులు, బాలు చిన్నభద్రం, గజ్జి సైదులు, కసనబోయిన సైదులు, లింగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు చిన్న లింగన్న, ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.






## హైటెక్స్‌లో అతిపెద్ద ప్రాపర్టీ ఎక్స్‌పో

**హైదరాబాద్, జూన్10(కెరటం ప్రతినిధి)**

నగరంలో అతిపెద్ద ప్రాపర్టీ ఎక్స్‌పో ది టైమ్స్ హోమ్ హంట్ ఎక్స్‌పో 2023ను చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, శ్రీ రంజిత్ రెడ్డి మరియు నగర మేయర్, శ్రీమతి గద్వాల విజయలక్ష్మీ మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈరోజు లాంఛనంగా ప్రారంభించారు. ఎక్స్‌పో యొక్క 3వ ఎడిషన్ 2023 జూన్ 10 మరియు 11వ తేదీలలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు జరుగుతుంది, ప్రవేశం అందరికీ పూర్తిగా ఉచితం. అసాధారణ శ్రేణికి చెందిన విలాసవంతమైన అపార్ట్‌మెంట్లు మొదలుకుని సొగసైన విల్లాలు మరియు ప్రైమ్ రెసిడెన్షియల్ ప్లాట్‌ల వరకు ప్రీమియం వెంచర్‌లను 36 ప్రముఖ బిల్డర్‌లు మరియు 100కి పైగా రియల్-ఎస్టేట్ ప్రాజెక్ట్‌లు ఈ ఎక్స్ పోలో ప్రదర్శితం అవుతున్నాయి. ఎక్స్‌పోను సందర్శించే వారి ప్రాధాన్యతలు, అవసరాలకు అనుగుణంగా విభిన్నమైన ప్రాపర్టీల ఎంపికలు వారికి అందుబాటులో ఉన్నాయి.

## వెయ్యి రూపాయల పెన్షన్

# గొప్ప నిర్ణయం

### రాష్ట్రంలో దివ్యాంగులకు మరింత ఆర్థిక భరోసా...

### అన్ని రంగాల వారికి పెద్ద పీట

- **విమర్శలు చేయడం కాదు... అభివృద్ధిలో పోటీ పడాలి**
- **రాష్ట్రంలో తెలంగాణ ప్రతిఫలాలు ప్రతి గడపగడపకు సంక్షేమ ఫలాల రూపంలో అందజేత**
- **దివ్యాంగుల పెన్షన్ కోసం రూ.10 వేల కోట్ల పైగా వెచ్చించడం చారిత్రాత్మకం**
- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



**శామ్, జూన్10(కెరటం ప్రతినిధి)**

వెయ్యి రూపాయల పెన్షన్ గొప్ప నిర్ణయం అని, రాష్ట్రంలో దివ్యాంగులకు సీఎం కేసీఆర్ మరింత ఆర్థిక భరోసా ఇచ్చారని, అన్ని రంగాల వారికి పెద్ద పీట వేసింది తెలంగాణ ప్రభుత్వం ఒక్కటేనని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. దివ్యాంగులకు పెన్షన్లు పెంపు నిర్ణయం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో దివ్యాంగులకు ప్రస్తుతం ప్రతినెల ఇస్తున్న 3016 రూపాయల పెన్షన్లు మరో వెయ్యి రూపాయలు పెంచడం గొప్ప నిర్ణయం అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో దివ్యాంగులకు ఆసరా పెన్షన్ మరో వెయ్యి రూపాయలు పెంచడంతో రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులు సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే దివ్యాంగులకు ఆసరా పెన్షన్ అందిస్తున్న రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర నిధి మొదటి స్థానంలో ఉన్నదని ఆయన అన్నారు. తాజా పెంపుతో దివ్యాంగుల పెన్షన్ మొత్తం రూ.4,116 చేరుకుంది దీనితో దివ్యాంగుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయన్నారు. సీఎం కేసీఆర్ మానవీయ పాలనకు ఇదొక నిదర్శనమని అన్నారు. దివ్యాంగులు అవసరాలు తెలుసుకొని దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5,40,000 మంది దివ్యాంగులకు నెలకు 3,016, ద్వారా నెలకు 180 కోట్లు సంవత్సరానికి రూ.1800 కోట్లు ఖర్చు చేస్తున్నదని అన్నారు. ఒక పెన్షన్ నే కాకుండా వికలాంగుల సహకార సంస్థ ద్వారా అనేక సహాయ ఉపకారణాలు ఉచితంగా అందిస్తూ దివ్యంగుల కోసం రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గారు చేపడుతున్నారు అన్నారు. తాజాగా పెంచిన రూ.1116 పెన్షన్ రాష్ట్రంలో దివ్యాంగులకు మరింత ఆర్థిక భరోసా అందించిందని, దీనితో దివ్యాంగులలో నూతన ఉత్సాహం వెలివేరిసింది అన్నారు. వారిలో ఆత్మవిశ్వాసం మనో నిబ్బరం పెరిగింది అని సీఎం కేసీఆర్‌కి దివ్యాంగుల సమాజం ఎల్లప్పుడు కృతజ్ఞతతో ఉంటుందన్నారు. దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే ఏ రాష్ట్రంలో కూడా ఇంత మొత్తం పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం లేదు దేశ ప్రధాని మోదీ సొంత రాష్ట్రంలో కూడా దివ్యాంగులకు ఇచ్చేది కేవలం రు.1000/మాత్రమే ఇస్తున్నారు ఏ రాష్ట్రం లో ఇంత మొత్తం ఇస్తలేరని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గడిచిన తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ దివ్యాంగుల పెన్షన్ కోసం రూ.10 వేల కోట్ల పైగా వెచ్చించడం దివ్యాంగుల సంక్షేమ విషయంలో సీఎం కేసీఆర్‌కి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రతిఫ లాలు ప్రతి గడపగడపకు సంక్షేమ ఫలాల రూపం లో అన్ని వర్గాలకు సీఎం కేసీఆర్ చేరవేస్తున్నారు అని తెలిపారు.






## శ్రీ చైతన్య విద్యాసంస్థల

# గుర్తింపు రద్దు చేయాలి

- **విచ్చలవిడిగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అమ్మకాలు**
- **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం**
- **సిబ్బందికి, ఎస్ఎఫ్ఐ నాయకులకు మధ్య తీవ్ర తోపులాట**

**శామ్, జూన్10(కెరటం ప్రతినిధి)**



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని శ్రీచైతన్య కె1 పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అమ్ముతున్నా రనీ, వేల రూపాయలు ఫీజులు వసూళ్లు చేస్తున్నారనీ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ప్రిన్సిపాల్ ఛాంబర్ లోపల ఫర్నీచర్ ధ్వంసం చేసారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత శ్రీధర్ రావాలని, జిల్లాలో శ్రీచైతన్య విద్యా సంస్థల్లో 7వేల మంది విద్యాభ్యాసం చేస్తున్నారనీ, పిల్లల తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారనీ, ఫీజులు చెల్లించకపోతే సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఆందోళనా కార్యక్రమంలో సిబ్బందికి, ఎస్ఎఫ్ఐ నాయకులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్, అభిమిత్ర, నాగకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## భట్టికి శుభాకాంక్షలు తెలిపిన పోట్ల

### వెయ్యి కిలో మీటర్లు పూర్తి కావడం పట్ల కేక్ కట్ చేపించిన పోట్ల

**శామ్, జూన్10(కెరటం ప్రతినిధి)**

సీఎల్పీ నాయకులు మల్లు భట్టివిక్రమార్క తెలంగాణ వ్యాప్తంగా ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరిగి కాంగ్రెస్ పాలన ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలని మండుటెండలు, వర్షాలను సైతం లెక్కచేయకుండా ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ముందుకు సాగుతున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు వారికి కేక్ కట్ చేయించి శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోట్లతో పాటు టిపిసిసి సభ్యులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి, రావూరి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి..



## ప్రతీ కుటుంబానికి పెద్ద కొడుకు స్థానంలో సేవ చేస్తా..

- ఉల్వనూర్ గ్రామంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు ఆరంభం
- తీరనున్న గిరిజన గ్రామాల అనారోగ్య సమస్యలు
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డా గడల శ్రీనివాసరావు
- ప్రతి ఒక్కరూ ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రజల కష్టలు తీర్చి పుట్టినగడ్డ రుణం తీర్చుకోవాలన్నదే నా లక్ష్యం
- పోటీ పడాల్సింది విమర్శించటంలో కాదూ.. అభివృద్ధిలో
- ప్రతీ కుటుంబానికి పెద్ద కొడుకు స్థానంలో సేవ చేస్తా..
- తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా.జీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ డా.గడల శ్రీనివాసరావు



**శామ్, జూన్10(కెరటం ప్రతినిధి)**

ఇచ్చిన మాటకు కట్టుబడి.. అందరిచేతా.. శభాష్ అనిపించుకున్నారు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా.జీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ డా.గడల శ్రీనివాసరావు. పట్టణ ప్రాంతానకి దూరంలో ఉన్న ఉల్వనూర్, పరిసర గిరిజన గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారికి 24గంటల పాటు వైద్య సదుపాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని గతంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా.జీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ డా.గడల శ్రీనివాసరావు మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం.. శనివారం పాల్వంచ మండలం ఉల్వనూర్ గ్రామంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సేవలను ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం ఉల్వనూర్ గ్రామపంచాయతీలో గల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం గతంలో 12 గంటలు సేవాలాందించేది ఉండేది పట్టణ ప్రాంతానికి అత్యంత దూరంలో ఉన్న ఉల్వనూర్, పరిసర గ్రామాలు చాలా యేండ్లుగా రాత్రివేళలో ఆరోగ్య సమస్యలు తలెత్తితే వైద్యం అందించే పరిస్థితి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని గమనించిన డా గడల శ్రీనివాసరావు స్వయంగా వారి చేతులమీదుగా ఇద్దరు డాక్టర్స్, ముగ్గురు నర్సులతో 24 గంటల ప్రాధమిక ఆరోగ్య ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో డా.గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులు అనేక సార్లు పాము కాటుకు సరైన సమయంలో వైద్య అంధక చనిపోయారు అని తెలిసినప్పుడు ఇలాంటివి అనేక సమస్యలు విన్నప్పుడు చలించిపోయానని తెలిపారు. మళ్ళీ అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందనే ఆశతో, ప్రజలందరూ ఈ సేవలను సేవలను ఉపయోగించుకుంటారని ఆశాభావం వ్యక్తపరిచారు. త్రాగునీటి ఎద్దడితో బాధపడుతున్న పాల్వంచ మండలం మందేరికల పాడు గ్రామపంచాయతీ పరిధిలో గల ఒంటెగుడిశా, ఉలవనూరు బంజారా పంచాయతీ పరిధిలోని చిరాతన్ పాడు గ్రామాలు త్రాగు నీటికోసం అవస్థలు పడుతూ రోజు 3 కిలోమీటర్లు దూరం నుండి చెలిమెల ద్వారా వచ్చినటువంటి నీటిని త్రాగుతున్నారని తెలుసుకున్న డా. జీ.ఎస్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నీటి ట్యాంకర్లతో వారికి త్రాగునిరు అందిస్తునమాని గుర్తు చేశారు. డా. జీ.ఎస్.ఆర్ ట్రస్ట్ సేవలు ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పట్టణ ప్రాంతానకి దూరంలో ఉన్న ఉల్వనూర్, పరిసర గిరిజన గ్రామాలు ఈ 24 గంటల వైద్య సేవలను ఉపయోగించుకోవాలన్నారు. కొత్తగూడెం పరిసర ప్రాంతంలోని నా ప్రజల కష్టలు తీర్చి పుట్టినగడ్డ రుణం తీర్చుకోవాలన్నదే తన లక్ష్యం అన్నారు. కాలం మళ్ళీ తనను ఈ ప్రాంతంలోని, ప్రతీ కుటుంబానికి పెద్ద కొడుకు స్థానంలో సేవాలాందించటానికి అదృష్టం కల్పించిందని, పోటీ పడాల్సింది విమర్శించటంలో కాదూ, ప్రజలకు విద్య, ఆరోగ్యం, ఉపాధి అందించటంలో పడండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉల్వనూర్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్‌కు రోజులు దగ్గరపడ్డాయి

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

**శామ్, జూన్10(కెరటం ప్రతినిధి)**

సమైక్యవాద పాలకుల నుంచి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువెళ్లి కేసీఆర్ లాంటి నియంత చేతిలో పెట్టాల్సి వచ్చిందని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కెసీఆర్ ముఖ్యమంత్రిగా ఒరగబెట్టిందేమీ లేదని,కేవలం ఫామ్ హౌస్‌కు పరిమితమ య్యాడని అన్నారు. కొన్ని సంవత్సరాలు గా సెక్రటేరియట్‌కు రాకుండా అప్పనంగా నెలకు రూ.4లక్షల జీతాన్ని తీసుకుం టున్నాడని, ఇది ఎవడబ్బ సొమ్మని ప్రశ్నించారు. ఫామ్ హౌస్‌లో కూర్చుని సీక్రెట్‌గా జీవోలు, చీకటి ఒప్పందాలు చేసుకుంటూ పోతు న్నాడని అన్నారు. సంపన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణను లక్షల కోట్ల మేర అప్పుల ఊబిలోకి నెట్టివేశాడని ఆరోపించారు. రాష్ట్రంలో నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేస్తున్నాడని టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ పై నేటికి కేసీఆర్ నోరు మెదపడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతుందని, గ్రామాల్లోకి బెల్ట్ షాపులు విచ్చలవిడిగా అనుమతి ఇవ్వడంతో రాత్రి సమయాల్లో తీవ్రమైన ఘర్షణలు,హత్యలు జరుగుతున్నా యని, ఇవి పరోక్షంగా ప్రభుత్వం చేయించే హత్యలేనని అన్నారు.రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయిందని కీలక అధికారులు అవినీతికి పాల్పడి కోట్ల రూపాయలు అక్రమ మార్గంలో సంపాదించి అవినీతి సొమ్ముతో రాజకీయాల్లోకి రావాలని చూస్తున్నారని అటువంటి వారిని కేసీఆర్ ప్రోత్సాహిస్తున్నారని ఆరోపిం చారు. కేవలం మాటల గారడీ,టక్కుటమార విద్యలతోటే 9 ఏళ్లుగా కేసీఆర్ తన పాలన వెలగబెడుతున్నాడని ఆరోపిం చారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, వేతన జీవులు, ఆర్టీసీ, సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, విద్యుత్, ప్రభుత్వ ఉద్యోగులు సైతం కెసీఆర్ పాలనలో సరైన సమయానికి జీతాలు రాక తీవ్ర మానసికక్షోభకు గురవుతు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున రావు, పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు కేతిని కుమారి, సరోజ, ఏడెల్లి మర్థమ్మ, మంజు తదితరులు పాల్గొన్నారు.









# ట్రీట్‌మెంట్ ఆన్ వీల్స్..

## వెనుకబడిన గ్రామాలకు, మారుముల తండాలకు మెరుగైన వైద్యం అందేలా..

- డా.జీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొబైల్ క్లినిక్ ప్రారంభం
- 18 రకాల రక్త పరీక్షలతో పాటు నిత్యం అందుబాటులో డాక్టర్స్
- ప్రజల ఆరోగ్య, అవసరాల దృష్ట్యా ఫ్రీ అంబులెన్స్ సర్వీస్ ఏర్పాటు
- టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అవసరమైన ప్రాంతాల్లో వైద్య సేవలు..
- ప్రారంభించిన పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా.జీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ డా.గడల శ్రీనివాసరావు

**శామ్, జూన్10(కెరటం ప్రతినిధి)**

"ట్రీట్‌మెంట్ ఆన్ వీల్స్..." ఏంటి అని ఆశ్చర్యపోతున్నారా...!! అవును మీరు విన్నది నిజమే. ఇక మీదట ఏ చిన్న అనారోగ్య సమస్య





వచ్చినా.. లేదా మీ గ్రామాల్లో ఎవరికైనా అనారోగ్య సమస్య వచ్చినా.. ఆస్పత్రుల చుట్టూ తిరిగి పడే ఇబ్బందులు ఒక తీరనున్నాయని. ఎలా అంటారా..!! కొత్తగూడెం పట్టణంలోని డా.జీఎస్ఆర్ ట్రస్ట్ వేదికగా మొబైల్ క్లినిక్‌ను శనివారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా.జీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ డా.గడల శ్రీనివాసరావు లాంఛనంగా ప్రారంభించారు. వెనుకబడిన గ్రామాలకు, మారుముల తండాలకు మెరుగైన వైద్యం అందించటమే లక్ష్యంగా ఈ మొబైల్ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. ప్రజల ఆరోగ్య, అవసరాల దృష్ట్యా డా. జీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీ అంబులెన్స్ సర్వీస్ ప్రారంభించారు. కొత్తగూడెం పరిసర ప్రాంతంలో తిరిగే ఈ మొబైల్ క్లినిక్‌లో 18 రకాల రక్త పరీక్షలతో పాటు నిత్యం డాక్టర్స్ అందుబాటులో ఉంటారు.

ఈ కార్యక్రమంలో డా. గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ మన కొత్తగూడెం పరిసర ప్రాంతంలో గత సంవత్సర కాలం నుండి డా. జీ.ఎస్.ఆర్ ట్రస్ట్ విద్య, ఆరోగ్యం, ఉపాధి ఉజ్వల భవిష్యత్ అనే నినాదంతో మొదలై అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ ఆధ్వర్యంలో లో వంద మందికి పైగా నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి హైదరాబాద్‌లోని కార్పొరేటర్ హాస్పటల్లో శస్త్ర చికిత్సలు చేయించామని తెలియజేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో మంత్రి హరీష్ రావు కృషితో ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దుకుంటున్నామని, వారి స్ఫూర్తితో కొత్తగూడెం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో అనేక గ్రామాలకు మారుముల గిరిజన తండాలకు నేరుగా మెరుగైన వైద్యం అందించటం కోసం ఏర్పాటు చేసిన ఈ మొబైల్ క్లినిక్‌లో 18 రకాల రక్త పరీక్షలు చేసే ల్యాబ్ టెక్నీషియన్, ఎక్స్ రే, మెమోగ్రాఫి తదితర పరీక్షలతో పాటు శస్త్ర చికిత్సలు చేయడానికి డాక్టర్స్, నర్సులు, నిత్యం అందుబాటులో ఉంటారని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అంబులెన్స్ సర్వీసులు పూర్తి ఉచితంగా ఉంటాయని తెలిపారు. మరి కొద్దీ రోజుల్లో మరో యూనిట్‌ని కూడా అక్షయా ఫౌండేషన్ సహకారంతో డా. జీ.ఎస్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెనుకబడిన ప్రాంతాలలో సేవలనదిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. జీ.ఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



## జికెవోసిపి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అధికారులను కలిసిన ఎండీ.రజాక్

**శామ్, జూన్10(కెరటం ప్రతినిధి)**

పిట్ సెక్రెటరీ చేరిపెల్లి నాగరాజు అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, జీకేఓసి మేనేజర్ ఎస్ ఎస్ ఆర్ మురళిని కలిసి జీకే ఓసిపి కార్మికుల సమస్యల మీద మాట్లాడటం జరిగినది. అదే విధంగా మణుగూరు ట్రాన్స్ఫర్ సంబంధించి కార్మికులను ఈక్కడే సర్దుబాటు చేయాలని అధికారులను కోరారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, కార్మిక సమస్యలపై అడిగిన విషయాలను, పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తాము అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ , శ్రావణ్ కుమార్ , నాయకులు గోపు కుమార్, విప్లవ రెడ్డి, సదానందం, గణేష్, పోషం శ్రీనివాస్ పాల్గొన్నారు.




## కళాకారులతో కలిసి నృత్యం చేసిన రేగా..

**శామ్, జూన్10(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు హాజరయ్యారు కళాకారులతో కలిసి ఆటపాటలతో నృత్యం చేస్తూ సందడిగా ఆయన అందరిని ఉత్సాహంగా గడిపారు. వీరితోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ కూడా పాల్గొన్నారు.



# అరుణ వర్ణం.. కొత్తగూడెం

**శామ్, జూన్10(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణం అరుణ వర్ణాన్ని పొలముకుంది. ఎటు చూసినా ఎర్రజెండాల రెపరెపలే కనిపిస్తున్నాయి భారీ ఫ్లెక్సీలు తోరణాలు కటౌట్లతో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ ఆదివారం ప్రజా గర్జన పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించారు లక్ష మంది సమీకరణ లక్ష్యంగా సాగుతున్న సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నెలరోజులపాటు విస్తృత ప్రచారం నిర్వహించారు కొత్తగూడెం ప్రధాన కోణాలను జెండాలు తోరణాలతో తీర్చిదిద్దారు ప్రకాశం స్టేడియంలో భారీ వేదిక ఏర్పాటు చేశారు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి వచ్చే వాహనాల పార్కింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ప్రజా గర్జన సభకు ప్రత్యేక రైలు ద్వారా సిపిఐ కార్యకర్తలు తరలిరానున్నారు సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన కరీంనగర్ వరంగల్ ఆదిలాబాద్ జిల్లాల నుండి వేలాదిగా కార్మికులు తరలివచ్చేందుకు ప్రత్యక్ష ఏర్పాట్లు చేశారు . పోడు ప్రభావిత ప్రాంతాల నుండి పోడు రైతులు పెద్ద సంఖ్యలో బహిరంగ సభకు హాజరుకానున్నారు సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులతో ఇప్పటికే సిపిఐ నేతలు సభలు సమావేశాలు నిర్వహించి ప్రజా గర్జన సభ ఆవశ్యకతను వివరించారు బహిరంగ సభకు సంబంధించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ప్రధానంగా జన సమీకరణ చేయాలని నిర్ణయించారు. ఇందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు జరిపి కొత్తగూడెం సభకు ప్రజలు భారీగా తరలివచ్చే విధంగా వాహనాలు ఏర్పాటు చేశారు ఒక కొత్తగూడెం నియోజకవర్గం నుండి 25వేల కు పైగా ప్రజలను కదిలించేందుకు వాహనాలను సిద్ధం చేశారు భద్రాచలం తినపాక ఇల్లందు అశ్వరావుపేట నియోజకవర్గాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరన్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి దాదాపు వెయ్యి వాహనాలను బహిరంగ సభ కోసం ఏర్పాటు చేయగా మరో వందకు పైగా ప్రైవేటు వాహనాల ద్వారా కార్యకర్తలు తరలివచ్చేందుకు ఏర్పాటు చేశారు పార్టీకి బలమైన పునాది ఉన్న నల్గొండ వరంగల్ జిల్లాల నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరానున్నారు జన సమీకరణలో భాగంగా గడిచిన నెల రోజులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమ్మేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధానంగా కొత్తగూడెం నియోజకవర్గం తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రామ గ్రామాన పర్యటన చేసి ప్రజా గర్జన సభ ఆవశ్యకతను వివరించి సభ జయప్రదానికి తరలిరావాలని విజ్ఞప్తి చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్ ఎస్ కే సాబీర్ బాషా బి అయోధ్య రావులపల్లి రాంప్రసాద్ మహమ్మద్ మౌలానా దండి సురేష్ తో పాటు ఆయా జిల్లాల రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రచారంలో పాల్గొన్నారు ప్రజాగర్జన ప్రచారంలో భాగంగా అన్ని మండలాల్లోనూ సమావేశాలు నియోజకవర్గం స్థాయిలో సదస్సులు నిర్వహించారు.

**హాజరుకానున్న డి.రాజా**

భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో చాలా కాలం తర్వాత కొత్తగూడెం భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు ఈ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఏర్పాటు చేస్తున్నారు ఈ సభకు జాతీయ కార్యదర్శి డి రాజా




తో పాటు సిపిఐ జాతీయ నాయకులు కే నారాయణ హాజీజ్ పాషా చాడ వెంకటరెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనన్నేని సాంబశివరావు సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి వాసిరెడ్డి సీతారామయ్య ప్రముఖ వాదయకారులు గోరేటి వెంకన్న వందేమాతరం శ్రీనివాస్ రావు మిమిక్రీ రమేష్‌తో పాటు తదితరులు హాజరుకానున్నారు.

**(మొదటి పేజీ తరువాయి)**

ఇవన్నీ పరిపాలన వికేంద్రీకరణ వల్లే జరగుతున్నాయని చెప్పారు. భూ రిజిస్ట్రేషన్లు ప్రక్రియకు స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించామని, తద్వారా చాలా సులభతరమైనట్లు చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి ప్రజలు అభివృద్ధిలో పోటీ పడుతున్నారని చెప్పారు. మార్పు అంటే ప్రజలు గెలవాలని దార్శినికతతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని ఆయన పేర్కొన్నారు.

కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు మాట్లాడుతూ కష్టపడి సాధించుకున్న రాష్ట్రంలో అనేక సంస్కరణలతో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి సేవలు కావాలో అలాంటి సేవలు అందించడం రాజుల భాద్యతని, ఆ విధంగా ప్రజలు కోరిన సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. యధా రాజా తదా ప్రజా నుండి యధా ప్రజా తదా రాజా అనే విధంగా ప్రజల ఆకాంక్ష మేరకు పరిపాలన జరుగుతున్నదని చెప్పారు. ప్రజలకు అవసరమైన సాగునీరు, త్రాగునీరు, విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నట్లు చెప్పారు. మన జిల్లాలో బ్రహ్మాండంగా పని చేసే కలెక్టర్, అధికారులున్నారని అభినందిం చారు. అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేందుక అబ్బుతమైన సచివాలయాన్ని నిర్మించుకున్నామని ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటు కావడం మనందరి అదృష్టమని చెప్పారు. ఎక్కడెక్కడో ఉన్న కార్యాలయాలు నేడు ఒకే చోట ఉండే విధంగా సంస్కరణలు చేపట్టినట్లు చెప్పారు. నూతన జిల్లా ఏర్పాటు వల్ల వైద్య, నర్సింగ్ కళాశాలలు మంజూరయ్యాయని చెప్పారు. కొత్తగూడెం మున్సిపాల్టీ అభివృద్ధికి 115 కోట్లు, పాల్వంచ మున్సిపాల్టీకి 100 కోట్లు మంజూరు చేసిన ఘనత సిఎంకు దక్కుతుందని చెప్పారు. అభివృద్ధిలో మన జిల్లా అగ్రగామిగా ఉండాలని అధికారులు బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే చిమ్మచీకటి అవుతుందన్నారు నేడు అన్ని రంగాలకు 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఇస్తున్నట్లు చెప్పారు. అలాగే వ్యవసాయం దండుగ అన్నారు.. నేడు వ్యవసాయం పండుగలా ఉందని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటుకు మందు 205 ఉన్న గ్రామ పంచాయతీలను రాష్ట్ర ఏర్పాటు తదుపరి 481 గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. పరిపాలన వికేంద్రీకరణ వల్ల వేయి నుండి 1500 వందల జనాభా ఉన్న గ్రామాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు జరిగిందని వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించినట్లు చెప్పారు. ప్రజలు ఆహ్లాదం కొరకు 1280 ఆవాసాల్లో పల్లె పకృతి వనాలు, 100 బృహత్ పకృతి వనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 5వేల మందికి ఒక వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి వ్యవసాయంలో మెలకువలు నేర్పుతున్నట్లు చెప్పారు. 67 రైతు వేదికలు, వేలాది ఇంకుడు గుంతలు నిర్మించినట్లు చెప్పారు. ఆయిల్ఫామ్ సాగులో రాష్ట్రంలో ప్రధమస్థానంలో ఉన్నామని వ్యవసాయ, ఉదాన్యన అధికారులను అభినందించారు. ధరణి ఏర్పాటుతో చర్ల మండలం బత్తినిపల్లి, అశ్వాపురం మండలం తుమ్మలచెరువు, మామిళ్లవాయి గిరిజన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేస్తున్నట్లు చెప్పారు. ధరణి రాకముందు భూమి మీద హక్కులుండే పరిస్థితి లేదని, నేడు శాశ్వతంగా భూ హక్కు కల్పించినట్లు చెప్పారు. ధరణి వచ్చాక స్లాట్ బుక్చేసుకుని రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు చెప్పారు. దీనివల్ల తక్షణమే మ్యుటేషన్, హక్కు పత్రాలు ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో వైద్య నర్సింగ్ కళాశాలు ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలను కమ్యూనిటి హెల్త్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రక్త నిధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వికేంద్రీకరణ ద్వారా వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. గత సంవత్సరం గోదావరి వరదల్లో ఏ ఒక్క ప్రాణికి నష్టం వాటిల్లకుండా కాపాడుకున్నామని ఇదంతా వికేంద్రీకరణ వల్ల గ్రామస్థాయిలో పరిపాలన ఉన్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో పరిపాలన ఉంది కాబట్టే ఎప్పటి కపుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేసి కాపాడుకున్నామని చెప్పారు. నూతన కలెక్టరేట్ ఏర్పాటుకు ముందు జిల్లా అధికారులకు కార్యాలయాలు లేక అవస్థలు పడే వారని, చాలా దైన్యమైన పరిస్థితి నుండి నేడు అద్భుతమైన పరిపాలనా సౌధం నిర్మించుకున్నామని చెప్పారు. 25 ఎకరాల సువిశాల స్థలంలో నిర్మించుకున్న ఈ భవనం ప్రజల గొంతుకని, ఈ భవనం ప్రజా సేవల పరిష్కార వేదికని చెప్పారు.

అనంతరం జాతీయ స్థాయిలో ఆరోగ్య పంచాయతీ విభాగంలో ప్రధమస్థానం సాధించిన గౌతంపూర్ పంచాయతీ సర్పంచ్ పి సుజాతను, కార్యదర్శి షర్మిలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను అభినంది మెమెంటోలు అందచేశారు. కార్యక్రమం ప్రారంబానికి ముందు వికేంద్రీక రణపై పరిపాలన సంస్కరణలు, ఫలితాలను జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు చదివి వినిపించారు. ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖలు వికేంద్రీకరణపై ఆయా శాఖల అధికారులు వివరించారు. చర్ల మండలం బత్తినపల్లి, అశ్వాపురం మండలం తుమ్మల పల్లి రైతులు ధరణి వల్ల సమస్య పరిష్కారం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల సమస్యకు ధరణి ద్వారా పరిష్కారం లభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్పి డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ దిండిగల రాజేందర్, జడ్పి వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే

**శామ్, జూన్10(కెరటం ప్రతినిధి)**

మెదడులో ఏర్పడే కణితులు ప్రాణాంతకమైనవి (క్యాన్సర్) లేదా నిరపాయకరమైనవి (క్యాన్సర్ కానివి), ఇవి పిల్లలు మరియు పెద్దలు ఎవరిన్కెనా ప్రభావితం చేయవచ్చు. కానీ అవి క్యాన్సర్‌కు చెందినవి అయినా లేదా కాకపోయినా, బ్రెయిన్ ట్యూమర్లు తన చుట్టుపక్కల ఉన్న కణజాలంపై ఒత్తిడి తీసుకువచ్చేంత పెద్దవిగా పెరిగితే అవి మెదడు పనితీరుపై ప్రభావం చూపుతాయి. మెదడు కణితులకు అనేక చికిత్సా ఎంపికలు ఉన్నాయి.

**బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏమిటి?**

మెదడు కణితి అనేది మెదడులో లేదా చుట్టూ ఉన్న కణాల అసాధారణ ద్రవ్యరాశిలో పెరుగుదల ఉంటుంది. వెన్నెముక కణితులు మరియు మెదడు కణితులను కలిపి కేంద్ర నాడీ వ్యవస్థ కణితులు అంటారు. మెదడు కణితులు ప్రాణాంతక (క్యాన్సర్) లేదా నిరపాయమైన (క్యాన్సర్ కానివి) కావచ్చు. కొన్ని కణితులు త్వరగా పెరుగుతాయి, మరికొన్ని నెమ్మదిగా పెరుగుతాయి. మెదడు కణితుల్లో మూడిరట ఒక వంతు మాత్రమే క్యాన్సర్‌కు చెందినవి. కానీ అవి క్యాన్సర్‌వి అయినా లేదా కాకపోయినా, మెదడు కణితులు మెదడు పనితీరును మరియు వ్యక్తి ఆరోగ్యాన్ని ప్రభావితం చేయగలవు, అవి కణితి చుట్టుపక్కల ఉన్న నరాలు, రక్త నాళాలు మరియు కణజాలంను నొక్కేంత పెద్దవిగా పెరుగుతాయి. మెదడులో అభివృద్ధి చెందే కణితులను ప్రైమరీ ట్యూమర్స్ అంటారు. శరీరంలోని వేరే భాగంలో ఏర్పడిన తర్వాత మెదడుకు వ్యాపించే కణితులను మెటాస్టాటిక్ ట్యూమర్‌లు అని అంటారు.



**డాక్టర్ బ్రహ్మ ప్రసాద్**
**సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్,**
**అపోలో హాస్పిటల్స్, సికింద్రాబాద్**

**మెదడు కణితుల రకాలు ఏమిటి?**

150 కంటే ఎక్కువ మెదడు కణితులను పరిశోధకులు గుర్తించారు. ప్రాథమిక కణితులను గ్లియల్ (మెదడులోని గ్లియల్ కణాలతో కూడినవి) లేదా నాన్-గ్లియల్ (నరాలు, రక్త నాళాలు మరియు గ్రంధులతో సహా మెదడు నిర్మాణాలపై లేదా వాటిపై అభివృద్ధి చెందుతాయి) నిరపాయకరమైన (క్యాన్సర్ కానివి) లేదా ప్రాణాంతకమైన (క్యాన్సర్)గా వాటిని వైద్యులు వర్గీకరిస్తారు. అనేక రకాల మెదడు కణితులు వెన్నుపాము లేదా కాలమ్‌లో కూడా ఏర్పడతాయి.

**నిరపాయకరమైన మెదడు కణితులు**

సాధారణంగా నిరపాయకరమైన మెదడు కణితుల్లో చోర్డోమాస్, క్రానియోఫారింగియోమాస్, మెనింగియోమాస్, పిట్యూటరీ ట్యూమర్స్ మరియు ష్వాన్నోమాస్ ఉన్నాయి.

**క్యాన్సర్ (ప్రాణాంతక) మెదడు కణితులు**

క్యాన్సర్ ప్రైమరీ బ్రెయిన్ ట్యూమర్‌లలో దాదాపు 78% గ్లియోమాస్‌కు చెందినవి. ఈ కణితులు గ్లియల్ కణాలలో అభివృద్ధి చెందుతాయి, ఇవి నరాల కణాలను చుట్టుముడతాయి మరియు సహాయపడతాయి. గ్లియోమాస్ రకాలు ఆస్ట్రోసైటోమాస్, ఎపెండిమోమాస్, గ్లియోబ్లాస్టోమాస్ జీబీఎమ్, మెడుల్లోబ్లాస్టోమాస్ ఇన్ పిల్లల్లో మొదల్కెనవి.

**మెదడు కణితులు ఎవరిని ప్రభావితం చేస్తాయి?**

మెదడు కణితులు పిల్లలు, పెద్దలను ప్రభావితం చేస్తాయి. ఏ వయస్సులోన్కెనా అభివృద్ధి చెందుతాయి. అవి ఆడవారి కంటే మగవారిలో కొంచెం ఎక్కువగా కనిపిస్తాయి. మెనింగియోమా, ఇది సాధారణంగా నిరపాయమైనది, ఇది ఆడవారిలో ఎక్కువగా కనిపించే మెదడు కణితి మాత్రమే. మెదడు కణితి అత్యంత తీవ్రమైన రకాన్ని గ్లియోబ్లాస్టోమా అని పిలుస్తారు, ఇది సాధారణ జనాభాలో వయస్సులో వున్నవారిలో సర్వసాధారణంగా ఉంటుంది.

**ప్రైమరీ బ్రెయిన్ ట్యూమర్స్ ఎంత సాధారణమైనవి?**

ప్రైమరీ బ్రెయిన్ ట్యూమర్స్ (మెదడులో ఉద్భవించే కణితులు) అసాధారణం. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ క్యాన్సర్ రిజిస్ట్రీస్ (ఐఏఆర్‌సీ) నివేదిక ప్రకారం, భారతదేశంలో ప్రతి సంవత్సరం 28,000 కంటే ఎక్కువ బ్రెయిన్ ట్యూమర్ కేసులు నమోదవుతున్నాయి మరియు ఏటా 24,000 మందికి పైగా బ్రెయిన్ ట్యూమర్‌ల కారణంగా మరణాలు సంభవిస్తున్నాయి.

**మెదడు కణితులు ఎంత తీవ్రమైనవి?**

బ్రెయిన్ ట్యూమర్లు క్యాన్సర్‌కు చెందినవి లేదా క్యాన్సర్‌వి కాకపోయినా తీవ్రమైన సమస్యలను కలిగిస్తాయి. ఎందుకంటే మెదడు గట్టిగా వుంటుంది. కణితి విస్తరించడానికి తగిన స్తలం అందించదు. అలాగే, కీలకమైన విధులను నియంత్రించే మెదడులోని భాగాలకు సమీపంలో కణితి అభివృద్ధి చెందితే, బలహీనత, నడవడంలో ఇబ్బంది, సమతుల్యతలో సమస్యలు, పాక్షికంగా లేదా పూర్తిగా దృష్టిని కోల్పోవడం, భాష మరియు జ్ఞాపకశక్తిని కోల్పోవడం, సమస్యలను అర్థం చేసుకోవడం లేదా ఉపయోగించడంలో లోపం వంటి లక్షణాలకు కారణం కావచ్చు. మెదడు కణితులు దీని ద్వారా సమస్యలను కలిగిస్తాయి: ఆరోగ్యకరమైన మెదడు కణజాలంపై నేరుగా దాడి చేయడం. నాశనం చేయడం, సమీపంలోని కణజాలంపై ఒత్తిడి పెంచడం, పుర్రెలో ఒత్తిడి పెరగడం (ఇంట్రాక్రానియల్ ప్రెజర్), మెదడులో ద్రవం పేరుకుపోవడం, సెరెబ్రోస్పానియల్ ఫ్లూయిడ్ (సీఎస్ఎఫ్) సాధారణ ప్రవాహాన్ని నిరోధించడం. మెదడులోని ఖాళీల ద్వారా ప్రవహించి ఆ ఖాళీలు విస్తరించేలా చేస్తాయి. అయినప్పటికీ, కొంతమందిలో మెదడు కణితులు ఉంటాయి కానీ, అవి ఎప్పుడూ లక్షణాలను కలిగి ఉండవు లేదా చుట్టుపక్కల కణజాలాలను కుదించేంత పెద్దవిగా పెరగవు.